**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 18 జులై 2025 పేజీలు : 8 వేల : 2.00


## పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



'కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి?' అని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్చాట్లో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరించానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ చర్చిస్తుందని వివరించారు. 'నేను ఇంజనీర్ కాదు%ా% సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం' అని పేర్కొన్నారు. 'ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యత' అని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేత కేసీఆర్తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. 'కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారు' అంటూ తీవ్ర విమర్శలు చేశారు. 'గంజాయి బ్యాచ్కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా?' అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. 'నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది' అంటూ గళమెత్తారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు.రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. ప్రస్తుతం 65 కార్పొరేషన్లను రెండేళ్ల పదవీకాలంతో నియమించామని తెలిపారు.

# కాగజ్‌నగర్ లో భారీ వర్షం...




కుమురం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ లో భారీ వర్షం కురిసింది. రోడ్లు జలమయమయ్యాయి. రోడ్ల పైకి భారీగా వరద నీరు చేరి వాగు పొంగినంత రేంజ్‌లో వరద నీళ్లు ప్రవహించాయి. వరద ప్రవాహంలో కిషోర్ కుమార్ అనే వ్యాపారి షాపు బయటపెట్టిన వాటర్ డబ్బాలు కొట్టుకపోయినయ్. కిలోమీటర్ దూరం వరకు ఆ డబ్బాలు వరద నీళ్ల ఫ్లోటింగ్ దెబ్బకు పోతూనే ఉన్నాయి. వరద తగ్గిన తర్వాత ఆ వాటర్ డబ్బాలను సదరు వ్యాపారి తిరిగి తెచ్చుకున్నాడు. వాటర్ డబ్బాలు వరదలో కొట్టుకపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక.. వాతావరణ శాఖ వర్షాలపై చేసిన సూచన ఏంటంటే.. ఋతు పవన ద్రోణి ప్రభావంతో ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో వాయుగుండం కొనసాగుతోంది. ఈ కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. గురువారంతో పాటు వచ్చే రెండు రోజులు రాష్ట్రానికి భారీ వర్ష సూచన చేసింది. వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ భారీ వర్షం చెప్పింది.రైతులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే, పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. చెట్ల కింద ఎవరూ ఉండొద్దని సూచించింది.

## హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

## ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు




తెలంగాణాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో వాన దంచికొడుతోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జన జీవనం పూర్తిగా స్తంభించింది. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సైతం సూచనలు చేసింది. మూడ్రోజులపాటు. కాగా, తెలంగాణలో మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ్టి(గురువారం) నుంచి శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## పంచాయతీ ఎన్నికలపై మరో బిగ్ అప్‌డేట్

# భారీగా పెరగనున్న గ్రామాలు



రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు ఊపందుకున్నాయి. తాజాగా, ప్రభుత్వం లోకల్ ఎలక్షన్లను సెప్టెంబర్ 30, 2025 నాటికి పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో 31 జెడ్పీ, 566 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు ఉన్నాయని, 5,773 ఎంపీటీసీ స్థానాలను అధికారులు ఖరారు చేశారు. మరోవైపు రాష్ట్రంలో 12,778 గ్రామ పంచాయతీలు ఉండగా.. అందులో 1,12,694 వార్డులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. ఆ లెక్కల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహిస్తామని పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ సృజన కూడా స్పష్టం చేశారు. అయితే, 2019 ఎన్నికలతో పోలిస్తే, జెడ్పీటీసీ సీట్లు 539 నుంచి 566కి పెరిగాయి. జిల్లా పరిషత్‌ల సంఖ్య 32 నుంచి 31కి తగ్గింది. ఎంపీటీసీ సీట్లు 5,817 నుంచి 5,773కు తగ్గాయి. ఇందుకు కారణం 71 గ్రామ పంచాయతీలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర మున్సిపాలిటీలు, నూతనంగా ఏర్పడిన మున్సిపల్ కార్పొరేషన్‌లలో విలీనం అవ్వడమే. ఈ నేపథ్యంలోనే పంచాయతీ ఎన్నికలపై మరో కీలక అప్‌డేట్ వచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు గ్రామాలు, వార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. కొత్త గ్రామాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వస్తుండటంతో వాటిని పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగితే పంచాయితీ ఎన్నికల నోటీపికేషన్ వచ్చే లోపు రాష్ట్రంలో గ్రామాల సంఖ్య భారీగా పెరగనుంది.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర"

# వాలంటీర్లు ముందుండాలి



**–జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్సిసి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కునేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్సీసీ వాలంటీర్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు,విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం, కలెక్టర్ సందీప్ కుమార్



**–చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లు ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..**

**వేములవాడ , జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి,గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి



**–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సనుగుల, రామారావుపల్లెలో ఆకస్మిక తనిఖీ..**

**వేములవాడ , జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని.. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. చందుర్తి మండలంలోని రామారావు పల్లె గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్.. వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ , అధికారులకు ఆదేశించారు.గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహించాలీ,సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, రహదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పోలాండ్లో మృతి చెందిన యువకుడి కుటుంబానికి బాసట



**మల్యాల, జులై 17(మన వార్త ప్రతినిధి)**

పోలాండ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్యాలవాసి పొన్నం మనోజ్ గౌడ్ కుటుంబానికి పోలాండ్ లోని తెలుగు వారు..గడుగు గంగనర్సయ్య, సాగర్, రాయనవేణి అశోక్, గడుగు రమేష్, ఆకుల శ్రీనివాస్ మల్యాల సుమన్ తదితరులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వచ్చిన మొత్తాన్ని రూ. 1,56,820 వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. అందజేసిన వారిలో దొంతరవేణి శేఖర్, గంగాధర్, గుడిసె అలంకార్, ఆకుల సుమలత, వంగలి శ్రీను, కీసరి గణేష్, గడుగు రవి, రఘు, అనిరుద్, రవి, గీకూరి లక్ష్మణ్, నీలం నారాయణ, రవి, ధర్మేందర్, నరేష్, ప్రశాంత్, రాజు, కిషన్, చరణ్, సుమంత్, దిలీప్ తదితరులు ఉన్నారు.

## నూతన అధ్యక్షున్ని సన్మానించిన రెవిన్యూ ఉద్యోగులు



**జగిత్యాల జిల్లా: జులై 17 మన వార్త (తోవిటి వెంకటస్వామి):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీనివాసరావు ను టి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శ్రీనివాసరావు ను ఆహ్వానించిన ఆశాఖ రాష్ట్ర కమిటీ బాద్యులు గంద్ర రాజేందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, ఉపాధ్యక్షురాలు అర్చన కుమారి, అసోసియేట్–1 అధ్యక్షులు కట్ట విష్ణు, అసోసియేట్ –2 అధ్యక్షులు ధూస రాజశేఖర్, అరనైజింగ్ కార్యదర్శి రాజేందరావు, క్యాషియర్ నరేందర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, నాయబ్ తహసీల్దార్, తిరుపతి నాయక్, గిర్ధవార్ వినయ్ సీనియర్ సహాయకులు భాస్కర్ లు శాలువా కప్పి తమ శాఖ డైరీని అందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా జర్నలిస్టులు ఉద్యోగుల సమన్వయము ప్రజలకు ఎంతో ప్రయోజనం అన్నారు. రెవిన్యూ శాఖ కొత్త కొత్త నిర్ణయాలను, ప్రయోజనాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేసి వాటి ఫలితాలను పొందేలా జర్నలిస్ట్ లు, రెవిన్యూ ఉద్యోగుల సేవలు ప్రజలకు అవసరమన్నారు.

## ఎస్ జి ఆర్ పాఠశాలలో ప్రపంచ ఎమోజీ దినోత్సవం



**మల్యాల, జులై 17(మన వార్త ప్రతినిధి)**

ప్రపంచ ఎమోజీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్యాల కేంద్రంలోని ఎస్ జి ఆర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన పలువురుని ఆకట్టుకుంది. విద్యార్థులు బెలూన్లను చేతబూని తమ ముఖ కవళికలతో వివిధ రకాల ఎమోజిని ప్రదర్శించారు. భావోద్వేగాలను వ్యక్తపరచడంలో ఎమోజీలు విస్తృత ప్రజాదరణ పొందాయని పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల అనిల్ అన్నారు. పదాలు లేకుండా భావాలను వ్యక్తీకరించడానికి వీలు కల్పించడం ద్వారా కమ్యూనికేషన్ను కూడా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.

## నిజాంపేట్ సర్వే నెంబర్ –93 బృందవన్ హిల్స్ పార్క్ స్థలం కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలి



**నిజాంపేట్, జూలై 17,(మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బృందవన్ హిల్స్ లోని పార్క్, సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ %–%93,95 ప్రభుత్వ స్థలం, నిజాంపేట్ సర్వే నెంబర్%–%94 ప్రవేటు స్థలం అంటే పట్టా భూమి అని అన్నారు. బృందవన్ హిల్స్ కాలనీ ఏర్పడప్పుడు స్థానికంగా వున్న సర్వే నెంబర్%–%93 ప్రభుత్వ భూమిలో కొంత స్థలని స్థానికంగా వున్న బృందవన్ హిల్స్ ప్రజల అవసరానికి పార్క్ కేటాయించారు. అని అన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం గతంలో కొంత కబ్జా చేశారు. మిగిలిన పార్క్ స్థలం కూడా కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా ధ్వషం చేసి వుంటారు అని అన్నారు. కనుక వెంటనే సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం, పార్కును కాపాడాలని, అలాగే కబ్జాదారులను అరెస్టు, కఠినంగా శిక్షంచాలని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు 12 కోట్ల 28 లక్షల నిధులు మంజూరు



**–మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్....**

**కొంపల్లి, జులై 17,(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కొరకు పార్టీ నాయకులు పలు సమస్యలు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, వెంటనే మాజీ ఎమ్మెల్యేమరియు ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు,సిసి రోడ్లు, డ్రైనేజీ,చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేపించడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అందులో భాగంగా జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేసారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్, మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు. పత్రిక సమావేశం ద్వారా కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 70 లక్షలతో పిఎంఆర్ ఎన్క్లేవ్ (నియోలజీస్) నుండి దుర్గా నర్సరీ గార్డెన్స్ ద్వారా చావల వరకు 600 ఎం ఎం డయా ఆర్ సి సి పైప్లైన్, కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని రాఘవల్ వేర్ హౌసింగ్ ఎదురుగా (ఓపెన్ లేఅవుట్) నుండి పామ్ మెడోస్ గేట్ వరకు ఇన్నోవేటివ్ స్పేస్లను క్రాఫ్టింగ్ మంజూరైంది అని అన్నారు. కోటి 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లో పామ్ మెడోస్ గేట్ నుండి శాంతి నగర్ కాలనీ మీదుగా స్ప్లెండిడ్ అపర్ణ పామ్ అవెన్యూ మరియు సహజ సెరీన్ అపార్ట్మెంట్ నుంచి పట్టన ప్రకృతి వనము మీదుగా అపర్ణ సెప్టిక్ ట్యాంక్ వరకు 600 ఎంఎం డయా ఆర్ సి సి పైప్లైన్ మంజూరైందిన్నారు.45 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని సర్వీస్ రోడ్ వద్ద మికాసా స్టెర్లింగ్ రోడ్డు ద్వారా నోముల నిర్వాణ ద్వారా అపర్ణ పామ్ వరకు ఎస్ డబ్ల్యూ జి పైప్లైన్ మంజూరైందిన్నారు. మరియు 43 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.06లో అను ఫర్నిచర్ షాపు నుండి లక్కీ టెంట్ హౌస్ వరకు సి సి రోడ్డు మంజూరైందిన్నారు. మరియు 5 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని వార్డు నెం.1లోని ఊర చెరువు కట్టను సుందరికణం చేస్తామన్నారు.35 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో శ్రీ వేద నిలయం నుండి బాలాజీ విల్లాస్ వయా సాయి హంస నిలయం వరకు వైష్ణో ఎన్క్లేవ్కు చేరుకునే రోడ్డు మంజూరైందిన్నారు.కొంపల్లి మున్సిపాలిటీలో వార్డు నెం.08లో నారాయణ స్కూల్ ద్వారా ఎస్.వి రెసిడెన్సీని ఎస్ వి సి బ్రుందావన్ హైట్స్ వరకు మంజూరైందిన్నారు. 3 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని పారిశ్రామిక ప్రాంతంలో దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ధనరేఖ నిలయం వరకు %దీ% రోడ్డు మంజూరైందిన్నారు. 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో సంజీవని మెడికల్ షాప్ నుండి విబ్రాంత్ విద్యుత్ అపార్ట్మెంట్ నుండి దుర్గా ఎన్క్లేవ్ వరకు సిసి రోడ్డు మంజూరైందిన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి,అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, డప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్ , రాజశేఖర్ తో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హలో వికలాంగులు చలో జగిత్యాల 27న వికలాంగుల మహాగర్జన



**–జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక..**

**–ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సతీష్...**

**–ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్..**

**జగిత్యాల జిల్లా: జూలై 17 మనవార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ నేత,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ హాజరై మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో వికలాంగుల పెన్షన్ 6000, ఆసరా పెన్షన్లు 4000, హామీ ఇచ్చారు. ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలిని పేర్కొన్నారు.ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల భర్తీ చేయాలిని వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలిని ఎస్ఆర్డి జిఓ ను తక్షణమే అమలు పరచాలని. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలిని, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాదులో ఆసరా పెన్షన్లు పెంపు కొరకు వికలాంగుల మహా గర్జన విజయవంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల లో సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. వికలాంగులకు ఆహ్వానం తెలుపుతూ జగిత్యాలలో జరుగు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు రానున్నట్లు ప్రతి గ్రామంలో వికలాంగులు సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య,నియోజకవర్గ కో ఇంచార్జ్ పోడేటి సునీల్, వికలాంగులు నీలం అరుణ్, నీలం సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు




**వేములవాడ, జూలై 17 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

శ్రీ రాజరాజేశ్వర టాటా మ్యాజిక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారితో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు, ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వాహనం ఫిట్నెస్ కలిగి ఉండాలి మరియు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ కలిగి ఉండాలి మద్యం సేవించి వాహనం నడిపిన కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు మరియు పలు ట్రాఫిక్ సూచనల మీద అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిట్ల సంజీవ్, ఉపాధ్యక్షులు గద్దె రాసి రాజు, తదితరులు టాటా మ్యాజిక్ ఓనర్స్ పాల్గొన్నారు.

## టార్చ్ లైట్ వెలుతురుతో భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తిపై ఫిర్యాదు

**శంకరపట్నం:జూలై 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
భర్తలు శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్ళితే ఇదే అదునుగా భావించిన ఓ వ్యక్తి అర్ధరాత్రి సమయంలో కిటికీలో టార్చ్ లైట్ పెట్టి వెలుతురు ప్రసారించడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళనకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామానికి చెందిన గంగశంకర్,బూర్తుల శ్రీనివాస్ ఈనెల 15న శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్లారు. దైవదర్శనానికి వెళ్లగా వీరి కుటుంబ సభ్యులు ఎవరి ఇండ్లలో వారు పిల్లలతో కలిసి నిద్రించారు. ఈనెల 15న అర్ధరాత్రి సమయంలో సింగిరెడ్డి కాంత రెడ్డి అనే వ్యక్తి అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న ఇద్దరి ఇండ్లలోకి వెళ్లి తలుపులను తడుతూ నిద్రిస్తున్నవారిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుండగా ఇంట్లోని వాళ్లు కిటికీ తలుపులు తెరిచి ఉంచగా కిటికీ ఉసాలో మధ్యలో టార్చ్ లైట్ పెట్టి ఇంట్లోకి వెలుతురు ప్రసరింప చేయడంతో ఇంట్లోని మహిళలు పిల్లలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో తలుపులను బలంగా కొట్టడంతో ఓ మహిళ ధైర్యం చేసుకొని పక్కింటి వారికి ఫోన్లో సమాచారం అందించారు. దీంతో గుడాటిపల్లి గ్రామంలోని ఆ కాలనీవాసులు తలుపులు తెరుచుకొని బయటికి రాగానే అప్రమత్తమైన కాంత రెడ్డి పరుగులు తీశాడు. ఈ నెల 16న బాధిత మహిళలు కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**–కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.**
**నిజాంపేట్, జులై 17 (మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ శ్రీనివాస్ నగర్ వాసులు కొత్ర కళావతి గారికి -రూ. 21,500/-, కె.సింధు గారికి - రూ. 37,500/- సిఎంఆర్ఎఫ్- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం కొలన్ హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత




**గజ్వేల్ జూలై 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి మాత ఉపాసకులు, ఐ వి ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఈ నెల 29 న నిర్వహించే నాగుల పంచమి వేడుకలు,ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన వలసిందిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల శివ నాగేందర్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటలకు దగ్గరై, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**–ఎస్ఐ యం కాశీనాథ్...**
**జహీరాబాద్, జులై 17 (మన వార్త):** యువత ఆటలకు దగ్గరై, మత్తు పదార్థాలకు దూరమై శరీర ధారుఢ్యాన్ని పెంచుకుంటూ ఆరోగ్యాన్ని పెంచుకోవాలని జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ అన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ లో యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ సహకారంతో వాకింగ్ వారియర్స్ పేరుతో 25 మంది యువకులకు వాకింగ్ షూస్ తో పాటు టీ షర్టులను ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు టీషర్టులు, షూస్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. మత్తు పదార్థాల వినియోగం సరదాగా మొదలై వ్యసనంలా మారి చివరకు జీవిత నాశనానికి దారితీస్తుందని హెచ్చరించారు. మత్తు పదార్థాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, వినియోగించే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉండేందుకు వాకింగ్ తో పాటు వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని ఎస్ఐ కాశీనాథ్ సూచించారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి టీషర్టులతో పాటు షూస్ అందించడం జరుగుతుందని నరేష్ గౌడ్ తెలిపారు.

## పాములపర్తి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**గజ్వేల్ జూలై 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మార్కెట్ మండలం పాములపర్తి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు అనంతరం వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో సహకారం అవుతుందని ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ దశలవారీగా పూర్తిచేస్తూ ప్రజలు మంచి ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,మరియు,పద్మ నర్సింలు మల్లారెడ్డి గోపాల్ స్వామి గురవయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూముల్లో ప్రవేట్ రోడ్లకు అధికారుల సహకారం



**దుండిగల్, జులై 17,(మన వార్త ప్రతినిధి రాజు)**
దుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట, 166/1,3 లావణ్య పట్టా భూమి నుంచి రెవెన్యూ అధికారుల నుంచి అనుమతుల్లేకుండా దాదాపు 5 ఎకరాల పైచిలుకలో ప్రవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరీక్షంగా సహకరించడం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ మరియు మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ వెంచర్దైన రుద్ర/జీఎన్ఎస్ కన్స్ట్రక్షన్ కోసం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి హాద్దులు గుర్తించాలని ఎమ్మార్వో కి లెటర్ రాయడం, రెవెన్యూ అధికారులు సర్వే చేసి సహకరించడంతో ప్రభుత్వ సర్వే నెంబర్లు అయినా 166/1,3 నందు దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ ఎన్ఓసి లేకుండానే వెంచర్ వారే రోడ్డు నిర్మాణ పనులు బౌన్సర్ చేస్తున్నారంటే మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఎలా జరుగుతుందని, అంతేకాకుండా 166/3 నందు ఫిబ్రవరిలో రైతులకి చిన్న నిర్మాణానికి నోటీస్ ఇచ్చి కూల్చి వేసిన ఎమ్మార్వో ఇంత పెద్ద రోడ్డు నిర్మాణం జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, అంతేకాకుండా అనుమతులు లేని ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి ఆఫీస్ నుంచి ఫోన్లు వచ్చాయని చెప్పుకోవడం విడ్డూరమని, నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆఫీస్ వారు ఎలా సహకరిస్తారని? ఒకవైపు ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంటే మరొకవైపు వెంచర్ రోడ్డు కోసం ఒక కాంగ్రెస్ నాయకుడు సీఎం ఆఫీస్ పేరు చెప్పి పనులు చేయడం విడ్డరంగా ఉందని, కావున తక్షణమే ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణం పనులపై తక్షణమే నిలుపుదల చేయడమే కాకుండా రుద్ర మరియు జెఎన్ఎస్ కన్స్ట్రక్షన్ పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్/ ఎంఆర్ఓ పై శాఖ పరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాన్ని బూచి చూపి బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్న బిజెపి



**–దళితులకు సీఎం పేరుతో మోసం చేసిన కెసిఆర్...**
**–బీసీల పేరు చెప్పుకొని ముందుకొస్తున్న ఎమ్మెల్సీ కవిత...**
**–అవినీతినీ కప్పిపుచ్చడానికే నాటకాలకు తెరలేపుతున్న కెసిఆర్ కుటుంబం..**
**– గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం...**
**గజ్వేల్ జూలై 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపుతూ బీసీ బిల్లును బిజెపి అడ్డుకో ప్రయత్నిస్తోందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే చర్యలు చేపట్టగా, ఆ క్రెడిట్ కాంగ్రెస్ కు దక్కకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా కెసిఆర్ దళితులను సీఎం చేస్తానని ప్రకటించి తానే గద్దెపై కూర్చోగా, ఇక ఎమ్మెల్సీ కవిత తానేమి తక్కువ తినలేదన్నట్టుగా బీసీ ఉద్యమం పేరిట బలహీనవర్గాలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. అయితే బీసీ రిజర్వేషన్ బిల్లును తన ఘనతే అని బిల్డప్ ఇస్తున్న ఆమె తన తండ్రి కెసిఆర్ హయాంలో ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. అలాగే కేంద్రం వద్ద బీసీ బిల్లు పెండింగ్లో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ బిల్లు అమలుకు సమస్యలు వస్తాయని బిజెపి నేతలు ముందే చెప్పడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. చీకటి ఒప్పందాలతో ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసే కుట్రలను కాంగ్రెస్ బహిర్గతం చేస్తుందని అన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అధికారుల అక్రమార్జన రూ వేల కోట్లలో ఉండగా, నిద్రాఆహార%శీ% మాని ప్రాజెక్టును నిర్మించామని చెబుతున్న కెసిఆర్, హరీష్ రావుల అవినీతి, అక్రమార్జనపై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని కోరారు. నీటి విడుదల పేరుతో ఇక్కడి చిల్లర నేతలు రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తుండగా, చిల్లర వేషాలు మానుకోకుంటే వారే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నాణ్యత లోపంతో కాళేశ్వరం బారాజులకు బీటలు, రాష్ట్ర ఖజానాను దివాలా తీయించడం, కెసిఆర్ కుటుంబ అవినీతి తదితర అర్థం చేసుకుంటున్న రైతులు బిఆర్ఎస్ పార్టీకి దూరంగా వింటున్నట్లు వివరించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ




**గజ్వేల్ జూలై 17 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, వాసవి యూత్ క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవాని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు గోశాలలో గోవులకు పూజలు నిర్వహించి, వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు అంగడిపేట్ హనుమాన్ దేవాలయం మీద పులిహోర పంపిణీ అనంతరం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రీజియన్ చైర్మన్ విఎన్ కేసి జిఎఫ్ పుల్లూరు శశాంక్, రీజియన్ సెక్రెటరీ విఎన్ కేసి జిఎఫ్ తొడుపునూరి కృష్ణవేణి, జోన్ చైర్మన్ విఎన్ కేసీ జిఎఫ్ హరి కిరణ్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ వారి సేవలు అభినందనీయం అని సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశం,సిద్ధి నవీన్, సిద్ధిరాములు,సంపత్, ప్రసాద్ , ,ఉమేష్ కైలాస ప్రశాంత్ కాపర్తి సంతోష్ , టీ రాజు, ఉప్పల కృష్ణమూర్తి, శంకరయ్య,వాసవి క్లబ్ సభ్యులు,వాసవి యూత్ క్లబ్, వాసవి మహిళా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి రాజీవ్ నగర్ ప్రజలకు ముఖ్య గమనిక...




**–మాజీ సర్పంచ్ ఆగం పాండు..**
**బాచుపల్లి, జూలై 17,(మన వార్త ప్రతినిధి రాజు)**
గత కొన్ని రోజులుగా వాట్సప్ గ్రూపులలో బోనాల పండుగ గురించి జరుగుతున్నటువంటి ప్రచారం గురించి మాజీ సర్పంచ్ ఆగం పాండు మరియు కాసాని సుధాకర్,రాజీవ్ గాంధీ నగర్ వానులు మరియు ప్రజా ప్రతినిధులు మహిళలు మహిళ నాయకులు యువకులు యువ నాయకులు అందరి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కలిసి తమ అభిప్రాయాన్ని ఒకే మాటగా పెద్దలకు తెలియజేయడం జరిగింది. అది ఏమనగా ఎప్పటిలాగే శ్రావణమాసంలో జరిగే బోనాల పండుగను ముందుగా తెలిపిన తేదీలు అనగా 27-07-2025 మరియు 03-08-2025 రోజున నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. అందుకుగాను పెద్దలు కూడా గత 30 సంవత్సరాలుగా ఇదేవిధంగా బోనాలు పండుగ జరుపుకుంటున్నాము . కావున అదే విధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. అందుకుగాను కాలనీవాసులు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ ఆగం పాండు , కాసాని సుధాకర్, మాజీ వార్డు సభ్యులు దుసకంటి వెంకటేష్ ముద్దసాని మహేందర్ , పూజారి, ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు



**కూకట్పల్లి, జూలై 17 (మన వార్త ప్రతినిధి )**

కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మరియు కూకట్పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలుపై అలాగే దీర్ఘకాలంగా ఉన్న వీధిలైట్ల సమస్యపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ వినతిపత్రం అందజేసి, సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అనంతరం నూతనంగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్ ని సాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, సబీయా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్.. పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**వరంగల్, జులై 17(మనవార్త)**

జమ్మికుంట బిజెపి నాయకులు నాగపురి విజయ్ గౌడ్ గుర్రం పరుశురాం గౌడ్ ఇటీవల కాజీపేట ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడటంలో ప్రశాంత్ రెడ్డికి మంచి పేరు ఉందని, అలాగే భవిష్యత్ లో మరింత పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

## మహిళా సంఘాలకు ఇచ్చిన మాటనిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి



**జులై 17 మనవార్త ప్రతినిధి**

**-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకరి ప్రభాకర్ రెడ్డి..**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తల కొండపల్లి మండలంలోని 723 మహిళా సంఘాలకు గత ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హామి మేరకు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 75 లక్షల6043రూపాయలుబ్యాంకువడ్డీలుచెల్లించుటకు మంజూరు చేసినట్లు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి వివరించారు. వాటి వివరాలు చుక్కపూర్ 1, (26) 291617 ,చుక్క పూర్ 2 (24) 275934, తాళ్ళ గుట్ట తండా 1.31.52782 , యెడ వెళ్లి 22,...24.7962. , చెన్నారం (12) 160637 , పడ కల్ 1(23)100326 ,చంద్ర ధన (40) 333336 , తల కొండ పల్లి 1(33) 472860 ,తల కొండపల్లి 2 (35) 386411 , తల కొండపల్లి 3 (38) 4.54.248 ,పడ కల్ 2(16) 1.04011 ,వేల్జాల్ 1(24) 2.78.472.వేల్జాల్ 2 (24) 2.57.976 , మాదయ పల్లి 1.82.3.2720 ,వెంకట పూర్ (24) 2.53514 , అంతారం (26) 2.73464 , జూలపల్లి (19) 1.63983 , పెద్దూర్ (25) 1.85142 , పెద్దూరు తండా (15) 8.0789 , గట్టి ఇప్పలపల్లి 1(36) 4.24641 రాంపూర్ (23) 2.46514 , సంగాయిపల్లి (9) 1.04772 మెదక్ పల్లి (21) 1.88410 , చౌదర్ పల్లి (20) 1.82280 , గట్టి ఇప్పలపల్లి 2 (33) 3.50 373 , లింగరావుపల్లి (11) 1.03866 , జంగారెడ్డి పల్లి (27) 3.26253 , ఖానాపూర్ (22) 2.75968 ,వెంకట పూర్,(28) 2.45981 , బలుసులపల్లి, (7) 9.2175 , గౌరిపల్లి (9) 7.6909 , చీపునుంతల (20) 1.81717 మొత్తం గ్రూపులు723 , ప్రభుత్వం నుండి మహిళా సంఘాలకు బ్యాంకులకు వడ్డీలు చెల్లించుటకు 7.50.6043- నిధులు మంజూరు చేయడం జరిగింది అని డోకురి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.త్వరలో స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళా సంఘాల తో సమావేశం ఏర్పాటు చేసి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు.

## దివ్యాంగుల హామీపై నిర్లక్ష్యం తగదు



**-కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి...**

**-చింతలపల్లి గ్రామ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ..**

**ఎల్కతుర్తి జూలై 17( మన వార్త ప్రతినిది )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు చింతలపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, దానిలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారంగా వికలాంగులకు పెన్షన్ 6000 అలాగే పెన్షన్ దారులకు 4000 పెంచుతామని చెప్పి హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు 6000 అలాగే మిగతా వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,నేత,గీత కార్మికులకు పెన్షన్ 4000 చేస్తామని ఆ హామీ ఇచ్చారు కానీ దానిని నిలబెట్టుకోలేకపోయారు. ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల జూలై 29న చలో వరంగల్ కు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ఆదేశాల మేరకు అలాగే ఎమ్మార్పీఎస్ మండల కో ఇంచార్జ్ ( మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ ఆదేశానుసారం మా చింతలపల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో వికలాంగులను, ఒంటరి మహిళలను, పెన్షన్ దారులను, వితంతువులను నేత బీడీ కార్మికులను తరలిస్తానని చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, వారి నూతన కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలవాలి



**-దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి..**

**దేవరకద్ర ప్రతినిధి,జులై17(మన వార్త జి.రవికుమార్)**

స్థానిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న,గ్రామ ఉపాధ్యక్షులు బి. నర్సింహా యాదవ్,రాజవర్ధన్ రెడ్డి, గుగ్గిళ్ల రాములు,రత్నారెడ్డి,కిరణ్, నాగరాజు గౌడ్,నరేష్ సాగర్, లక్ష్మి నారాయణ గౌడ్,అనిల్,ఎర్ర కృష్ణయ్య,ఆవుసుల శ్రీను,మన్యం సాగర్, డైరెక్టర్ పావని,రామ చారి,భారీం బావులు,యుగేందర్,దుబ్బ వెంకటన్న,ఇందిరమ్మ లబ్ధిదారులు,సమన్వయ కమిటీ సభ్యులు,కార్యకర్తలు, యువకులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**-దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సదస్సులో పాల్గొన్న మందకృష్ణ మాదిగ...**

**కరీంనగర్, జులై 17 (మనవార్త)**

కరీంనగర్ జిల్లా కళాభారతిలో దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సదస్సులో మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తారీకున పెన్షన్ ఇవ్వాలి, హామీ ఇచ్చిన రెండు వేల పెన్షన్ పెంచి 6000 ఇవ్వాలి,మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 15000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి,సికిల్ సెల్ ఎనీమియా ఉన్నవారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి, డయాలసిస్ పేషంట్ వారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి, దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయించాలి,దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి, మంచానికి పరిమితమైన వారికి పర్మనెంట్ సదరం సర్టిఫికేట్ ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాడర్ రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షులు నేరుపటి రవి ,మండల ప్రెసిడెంట్ శనిగరావు రమేష్, ట్రెజరర్ ముత్యాల రంగయ్య ఇల్లందకుంట మండల శాఖ ప్రెసిడెంట్ చేరాల వైకుంఠం , సంఘం సభ్యులు దాసరి రఘుపతి వరికుప్పల శోభ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం తనిఖీ చేసి పలురికార్డులను పరిశీలించిన డీఎల్పిఓ సురేష్ బాబు



**చిన్న శంకరంపేట జూలై 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామపంచాయతీ కార్యాలయం డిఎల్పి ఓ సురేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు గ్రామపంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు, వర్షాకాలం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచన సలహాలు అందజేశారు, గ్రామంలో పారిశుద్ధ పనులు సక్రమంగా నిర్వహించాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకొని జాగ్రత్తగా ఉండాలని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ రోగాల బారిన పడకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి సంతోష్ కు ఆయన సూచించారు, గ్రామంలో మురుగు కాలువల పక్కన పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రపరచాలని ఆయన ఆదేశించారు.

## వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంచండి..



**-ఎన్నికల సమయంలో వికలాంగుల కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి..**

**-మహాజన సోషల్ ఫ్రంట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మురళి...**

**చిన్న శంకరంపేట జూలై 17 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ఈనెల 28వ తేదీన మెదక్ లో నిర్వహించే వికలాంగుల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని వికలాంగులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్నీ విజయవంతం చేయాలని మహాజన సోషల్ ఫ్రంట్ మెదక్ జిల్లా అధ్యక్షులు మురళి కోరారు, ఈ సందర్భంగా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఆసరా పెన్షన్ 4000 నుండి 6000 రూపాయల వరకు పెంచాలని స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వికలాంగులకు ఆసరా పెన్షన్ 4000 నుండి 6000 వరకు పెంచాలని వికలాంగుల కోసం కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు, ఈనెల 28 నిర్వహించే సన్నాహక సమావేశానికి జిల్లాలోని వికలాంగుల అందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కుమ్మరి కుమార్, భూమయ్య, కృష్ణ, మల్లేశం, సంజీవులు, రమేష్, వసురామ్ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్క జొన్నరైతులకు అండగా నిలిచి బాధితులకు న్యాయం చేసిన జిల్లా ఎస్పీ.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**జులై.17 మన వార్త ప్రతినిధి .**

నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని నందివడ్డేమాన్, ఖానాపూర్, నల్లవెల్లి గ్రామాలకు చెందిన దాదాపుగా 56 మంది రైతుల సంబంధించి రూ. కోటి విలువైన మొక్కజొన్నను ఆంజనేయులుకొనుగోలుచేశాడు. ఆంజనేయులు రైతులకు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకుగురిచేస్తుండడంతో బాధిత రైతులందరూ కలిసి రెండు నెలల క్రితం జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. జిల్లా ఎస్పీ రైతులకు సత్వరన్యాయంచేయాలనిసి.సి.ఎస్.సి.ఐ. శంకర్ మరియు నాగర్ కర్నూల్ సీ.ఐ. కనకయ్యని ఆదేశించారు. ఈ మేరకు 2 నేలలు శ్రమించిఆంజనేయులు నుంచి రూ 60 లక్షల వరకు వసూలు చేసి బుధవారం రైతులకు అందజేశారు. రైతులకు న్యాయం చేసినందుకు రైతులందరూ ఎస్పీ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులు తమ పంటలను గుర్తింపు లేని వ్యక్తులకు విక్రయించొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని అమ్మకాలు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ యొక్క విషయంలోచాకచక్యంగాపనిచేసినటువంటి సీ.ఐ.శంకర్, సి.ఐ.కనకయ్య మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా విజయ్ జన్మదిన వేడుకలు...



**దేవరకద్ర ప్రతినిధి,జులై17(మన వార్త జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రజా గొంతుక యంగ్ డైనమిక్ లీడర్ పల్లెపాగు విజయ్ కుమార్ ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వాల్మీకి యూత్ యువ సైన్యం నాయకులు రవికుమార్,శ్రీకృష్ణ, కావాలి అశోక్ కుమార్,మొుగిలి, బి.శ్రీనివాసులు,బుచ్చిబాబు, రవి,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్.పి.ఓ గా ఎదిగిన ప్యాక్స్ సిబ్బందికి ఘన సన్మానం



**ఇల్లంతకుంట జులై 17 (మన వార్త ప్రతినిధి )**: ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ను రైతు ఉత్పత్తిదారుల సంస్థగా (ఎఫ్ పి ఓ)గా అభివృద్ధి చేయడంలో విశేషంగా కృషి చేసిన సీఈవో శ్రీ చిట్టి రవీందర్ రెడ్డి నీ,వారి సిబ్బందిని ప్యాక్స్ చైర్మన్ గౌడుగు తిరుపతి గురువారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ గౌడుగు తిరుపతి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సేవ చేసిన వారికి సన్మానం ఇవ్వడం ఎంతో గౌరవకరం. శాలువాతో గౌరవించడం అనేది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు,వారికి ఇచ్చే నిజమైన గుర్తింపుకూ నిదర్శనం అని చెబుతూ సంఘ అభివృద్ధిలో తమ పాత్రను గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్స్ వ్యవస్థను ఎఫ్.పీ.ఓ గా అభివృద్ధి చేయడం ద్వారా రానున్న రోజుల్లో రైతులకు మరింత ఆర్థిక స్థిరత లభించనుందని,రైస్ మిల్లులు,శీతల గిడ్డంగులు,ఇతర అనుబంధ వ్యవసాయ పరిశ్రమల ఏర్పాటుకు ఇది దోహదం చేయనుందని ప్యాక్స్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ సభ్యులు,రైతులు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట మహోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల పండుగ



**-కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ..**

**వేములవాడ , జూలై 17 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో గొప్పదైన ఆషాడ మాస బోనాల సందర్భంగా మండలంలోని లింగంపేట గ్రామంలో గల మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు గురువారం పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులకు చిన్ననాటి నుండే మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు బోనం నెత్తిన పెట్టుకొని, పోతరాజుల వేషధారణలో గ్రామ విధుల వెంట ఆటలాడుతూ పాటలు పాడుతూ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మింగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పహిమ, మున్నిర విద్యార్థులు పాల్గొన్నారు.

## గుట్టుగాగోవులనుతరలిస్తున్నకంటైనర్ పట్టివేత కంటైనర్ లోసుమారు100 లేగ దూడలు



**కడ్తాల్. జులై 17 మన వార్తా ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో ఆంధ్ర నుండి హైదరాబాద్ కు గుట్టుగా గోవులను తరలిస్తుండగా కడ్తాల్ దగ్గర పట్టుకున్నభజరంగ్ దళ్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కడ్తాల్ పోలీసులు. కడ్తాల్ దగ్గర శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తులు విజయవాడ నుండి హైదరాబాదుకు కంటైనర్ లారీ లో సుమారు 100 నుంచి 120 లేగ దూడలు తరలిస్తుండగా పక్కా సమాచారం తెలుసుకున్న బీజెవైయం, బజరంగ్దళ్ సభ్యులు కాపుకాసి పట్టుకొని కడ్తాల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అదే కంటైనర్ లో అక్కడి నుంచి గోషామహల్, జియాగూడ గోశాలకు తరలించారు. కంటైనర్ డ్రైవర్ ఫలక్ నుమాకు చెందిన ఎండి జాఫర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న కడ్తాల్ పోలీసులు.

## బచ్చురాజ్ పల్లి లో రైతుల రుణమాఫీ జాబితా విడుదల



**నిజాంపేట జూలై 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిదిలోని బచ్చురాజపల్లి గ్రామంలో రైతుల రుణమాఫీ జాబితా విడుదల చేయడం జరిగింది. గ్రామంలో 293 రైతులకు గాను 2,35,21,910 రుణమాఫీ జరిగినట్లు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య తెలిపారు. రుణమాఫీ అయిన రైతుల జాబితా ఫ్లెక్సీలతో గ్రామపంచాయతీ వద్ద అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వినోద్ నాయక్, గ్రామఅధ్యక్షులు స్వామి, లింగం, ఆంజనేయులు, రామచంద్రం, ఉపేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష



**-ఇండ్ల నిర్మాణాలలో అధికారులు స్పష్టమైన ప్రగతి కనబరచాలి....**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ మీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ లో అన్ని మండలాల స్పెషల్ అధికారులు , తహసీల్దార్లు , ఎంపీడీఓలు , ఎంపీఓలు , మున్సిపల్ కమీషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి పెట్టాలన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చేపట్టిన ఇండ్లు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కట్టుకునే వాళ్లకి మట్టి , ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామిగా ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియ జేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అధికారులను కోరారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లబ్ధిదారుల ఇండ్ల మంజూరీ చేసిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి , అవి ఏ దశలో ఉన్నాయి , క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అని అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక , గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి , లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని విప్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్య దర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధి దారులను నేరుగా కలిసి , వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని , ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని , నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగు తుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జడ్పీ సీఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ దీక్ష కరపత్రాలు ఆవిష్కరణ



**-షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి...**

**-సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 17 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ జులై 25 వా తేదీన కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ పాల్వంచ లో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే రైతు రుణమాఫీ దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి నేడు మాఫీ చేయకుండా ప్రజలను మోసం చేయడం అన్యాయం అవుతుందని అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత రైతులను విస్మరించటం విశ్వాస ఘాతకమే అవుతుందని అన్నారు, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పొట్టేడు కష్టాలతో ఆర్థిక భారంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు అయినా ప్రభుత్వం ఎలాంటి కనికరం చూపించకపోవడం బాధాకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు రైతులకు అనేక రకాల హామీలతో వరాల వర్షం కురిపించింది రైతు రుణమాఫీ విషయంలో అమలు జరిగాయా అంటే నేతి బీరకాయలో నెయ్యి చందంగా తయారైందని ఈ క్రమంలోనే అప్పులు తీరక గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ గాని అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్న విషాద సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం అయినా ప్రభుత్వ అధికారుల లో గాని ప్రజా ప్రతినిధులైన మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలలో గాని ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరం, హామీలు ఇవ్వడమే కాదు పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు షరతులు లేకుండా రాష్ట్ర రైతులకు రుణమాఫీ చేయాలని లేనిపక్షంలో రైతు రుణమాఫీ దీక్ష తర్వాత సేవాలాల్ సేన ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమ కార్యచరణలు తీసుకుంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి భానోత్ నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపల లాలు నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్, హతిరం నాయక్, లావుడియా రమేష్ నాయక్, బోడ రవి నాయక్, లావుడియా చరణ్ నాయక్, మరియు తదితరులు పాల్గొన్నారు

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. గురువారం రోజు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆలేరు నియోజగవరంలోని ఆలేరు పట్టణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వై.ఎస్.ఎన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని , మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి ఆలోచన అని అందుకు ప్రతి అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమానికి మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక మహిళలకు అనేక రంగాలలో ముందు ఉంచామని , మహిళలకు వడ్డీ లేని రుణాలు , నియోజకవర్గంలో 50 శాతం ఐ.కే.పి సెంటర్ లు కూడా మహిళలకే ఇవ్వడం జరిగిందన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 ఉచిత కరెంట్ , 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజ మాన్యులుగా మహిళలను చేయబోతుందన్నారు. పెట్రోల్ బంకులు , మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్లు మహిళలకు ప్రభుత్వమే భూమి ఇచ్చి అలకేషన్ చేసి మహిళలను చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి గతంలో 18 నుంచి 20 సంవత్సరాలు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 15 నుంచి 62 సంవత్సరాల వరకు సభ్యత్వం ఇస్తున్నామన్నారు. ఏమైనా ప్రమాదం జరిగితే 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరైనా చనిపోతే బ్యాంకులో రుణం ఉన్న కూడా ప్రభుత్వమే కట్టి మహిళలకు పెద్ద పీట వేయడానికి ప్రభుత్వం మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించు కుంటున్నామంటే మహిళలకే ప్రభుత్వం అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యమిస్తుందని తదనగుణంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి , సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ , పెట్రోల్ బంకులు , అద్దె బస్సులు , స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ , ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనమన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా , ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేసిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి



**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురు వారం రోజు భువనగిరి మండలం సింగన్నగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిలో ఉన్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పైప్ లైన్లు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. అనంతరం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు చెప్పేది అర్థమవుతుందా అని అడిగి , అర్థం కాకపోతే ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ తో బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధికి విరాళం



**దేవరకద్ర,జులై 17(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రామాలయం గుడికి అభివృద్ధికి కమిటీ అధ్యక్షులు మణివర్ధన్ 15వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు శేఖర్, రామచంద్ర, నరేష్ మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తేనేటి పురుగుల పెంపకం పై అవగాహన..




**జమ్మికుంట, జులై 17( మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు నవనీత, సంధ్య, శరణ్య, అక్షిత, హర్షిత, అంజలి ఆధ్వర్యంలో ప్రజలకు తేనెటీ పురుగుల పెంపకం వాటి ఉపయోగం, ఉప ఉత్పత్తులు మరియు మట్టి తేమ సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. తేనెటి పురుగుల నుంచి లభించే తేనె, మొమె%శీ%, రాయల్జెల్లి, ప్రోపాలీస్ వంటి ఉత్పత్తుల ఉపయోగాలను వివరించారు. అలాగే మల్చింగ్, కాన్పూర్ వ్యవసాయం, బండి%శీ%గ్, కవర్ క్రాపింగ్ వంటి పద్ధతుల ద్వారా నేల తేమను ఎలా నిలుపుకోవచ్చొ తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డీఈవో విచారణ



**శంకరపట్నం:జూలై 17(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం జిల్లా విద్యాధికారి మొండయ్య విచారణ చేశారు. ఇటీవల కేశవపట్నం కేజీబీవీలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించగా వంట మనిషి రేణుక చపాతీలు చేపిస్తుందని కూరలు బాగా లేవంటే దూషిస్తుందని విద్యార్థినిలు కంటతడి పెట్టిన విషయం విదితమే. ఈ మేరకు డీఈఓ మొండయ్య కోఆర్డినేటర్ కృపారాణితో కేజీబీవీ లో సందర్శించి ఉపాధ్యాయులను విద్యార్థులను విచారించారు. ఆయన వెంట ఎంఈఓ లక్ష్మీనారాయణ,ప్రిన్సిపల్ మాధవి ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన సయ్యద్ ఉమర్ షావలి దర్గా



**జమ్మికుంట, జులై 17( మన వార్త ప్రతినిధి):** మడిపల్లి గ్రామం లోని హజ్రత్ సయ్యద్ ఉమర్ షా వలి దర్గా నందు 15 వ ఉర్సు ఉత్సవాలలో భాగంగా 18.07.2025 నాడు గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలని నుంచి గంధం రావడం జరుగుతుంది మరియు నాగపూర్ దర్గా నుంచి చాదర్లు సయ్యద్ నయీం బాబా ,సయ్యద్ షమీమ్ బాబా ఆధ్వర్యం లో రావడం జరుగుతుంది . దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ ఇంటి వద్ద నుంచి దర్గా కు గంధం ఊరేగింపు తో దర్గా కు 7 గంటల వరకు రావడం జరుగుతుంది 7 గంటలకు హజ్రత్ సయ్యద్ ఉమర్ షా వలి సమాధికి గంధం ఎక్కించడం జరుగుతుంది గంధం అనంతరం వచ్చిన భక్తులకు బోజన సదుపాయం కలదు 19.07.2025 నాడు ఉర్సు ఉత్సవాలు జరుగును మరియు 20.07.2025 నాడు దీపారాధన జరుగును కాబట్టీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమంను విజయవంతం చేయగలరు అని మనవి యిట్టి కార్యక్రమం దర్గా అధ్యక్షులు మహమ్మద్ మహమూద్,ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇంతియాజ్ మరియు మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ,మస్జిద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రజాక్ ,మస్జిద్ సెక్రటరీ మహమ్మద్ మహమూద్, మస్జిద్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్ ,మస్జిద్ కోశాదికారి మహమ్మద్ రెహమాన్ మస్జిద్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ సాదిక్ ఆధ్వర్యం లో జరుగుతుందని మడిపల్లి దర్గా అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్ తెలియజేశారు .

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



**-బిఆర్ఎన్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్...**

**హసన్ పర్తి మండలం జులై 17(మనవార్త ప్రతినిధి ):** వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ అధ్యక్షతన హసన్ పర్తి మండలంలోని సుదన్ పల్లి, నాగారం గ్రామంలో,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ గా కందుకూరి చంద్రమోహన్,కుమార్ యాదవ్, బండి రజిని కుమార్,కేతపాక చిన్ని వచ్చి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్ మాట్లాడుతూ. రానున్న ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చినతరువాత ఎఒక్క మాటను నిజం చేయలేదని, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోలుపోయిందని అన్నరు. బి ఆర్ ఎస్ పార్టీకి విధేయుడిగా పార్టీ కష్టకాలంలో పని చేసిన నాయకులను జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు గా గెలిపించాలని. బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు పెసరు శరత్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకారపు శంకర్, యూత్ అధ్యక్షులు,అల్లా సురేష్, అనిల్, బాలయ్య,పని,కృష్ణమూర్తి పార్ట్ గ్రామ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం రోజు అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఎమ్మెల్సీ నెలకంటి సత్యం , జిల్లా కలెక్టర్ హనుమంత రావు లతో కలసి ప్రారంభించారు. అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని ప్రభుత్వ విప్ స్వీకరించారు. తర్వాత అగ్నిమాపక వాహనాలను , పనిముట్లు , పరికరాలు , మిషన్లను పరిశీలించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం జరిగిన విపత్తులు ఎదురైన మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ , ఈ అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009 లో రాష్ట్ర విపత్తులు స్పందన , అగ్నిమాపక శాఖగా పేరు మార్చారు. ఇటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవనాన్ని డొనేట్ చేసిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు. తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలకు ప్రాణంగా పెట్టి పోరాడే వారికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అగ్నిమాపక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జులై 11 నుంచి 18 వరకు ప్రపంచ జనాభా దినోత్సవాలు




**-ఒక బిడ్డ ముద్దు..మరోక బిడ్డకు హద్దు..**

**-ఉత్తమ సేవలందించిన వైద్యులకు సూపర్వైజర్లకు ఆరోగ్య ఆశా కార్యకర్తలకు ప్రశంస పత్రాలు..**

**-వైద్యాధికారులు సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలకు సూచించిన జిల్లా కలెక్టర్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధికంగా నార్మల్ డెలివరీలు జరిగాయో అక్కడ ఉన్న వైద్య సిబ్బంది , ప్రజలకి సరిగా వైద్యం అందిస్తున్నరన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలో , హాస్టల్ లలో , మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ అందరూ ఈ విద్యా సంవత్సరంలో మాతో పాటు కలిసి హాస్టల్ నిద్ర చేయాలన్నారు. ఇప్పుడే కొత్తగా హాస్టల్స్ లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు వచ్చారు..వాళ్ళతో మాట్లాడండి , హోమ్ సిక్ గా ఉన్నవాళ్ళకి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. మండలలో ఉన్న సి. హెచ్.సి సెంటర్స్ , పి. హెచ్. సి సెంటర్స్ లలో ఖచ్చితంగా మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండాలన్నారు. కొంత మంది మధ్యాహ్నం తర్వాత వెళ్లిపోతున్నారని కొన్ని పి. హెచ్.సి లలో ఓపి కూడా సరిగా ఉండటం లేదు అలాంటి సెంటర్ లలో ఓపి పెరగాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీ సంఖ్య కూడా పెరగాలి మన ఆసుపత్రిలలో కూడా ప్రైవేట్ ఆసుపత్రిల కంటే మెరుగైన వైద్య సదుపాయాలన్నాయి. జిల్లా వ్యాప్తంగా 11 జూలై 2025 నుండి 18 జూలై 2025 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతుందన్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు , అవగాహన సమావేశాలు , ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో ఫ్యామిలీ ప్లానింగ్ పద్ధతులపై అవగాహన పెంచడమే లక్ష్యం , కుటుంబ నియంత్రణలో భాగంగా , ప్రజలకు స్పేసింగ్ మెథడ్స్ అంతర కాల పద్ధతులు గురించి అవగాహన కల్పించడమే కాకుండా , ఉచితంగా కండోములు , గర్భ నిరోధక మాత్రలు , ఐయుసిడిలు , ఇంజెక్షన్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచబడ్డాయి. ఈ కార్యక్రమంలో డా. యశోద , ప్రోగ్రాం ఇన్చార్జ్ డా. సాయి శోభ , డా. శిల్పిని , డా. రామకృష్ణ , డా. సుమన్ కళ్యాణ్ , డెమో అంజయ్య , వైద్యాధికారులు , సూపర్వైజర్లు , ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు



**ఇల్లంతకుంట జూలై 17 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలం పొత్తూరు బ్రిడ్జిపై రైతులు గురువారం నిర్వహించిన ధర్నా-రాస్తారోకో కి మద్దతు తెలిపిన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని,దుక్కి దున్ని పొలాలు సిద్ధం చేసి పెట్టారని,కానీ వర్షాలు లేక కాలువల ద్వారా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని,మధ్యమనేరు కుడి కాలువ,వాగు ద్వారా నీటిని విడుదల చేసి సుమారుగా 15000 ఎకరాలకు తక్షణమే అందజేయాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులు నీళ్ల కోసం ఆలోచన చేసిన వెంటనే వాళ్ళు కోరిన విధంగా నీటిని విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం నీటిని అందజేసే అవకాశం ఉన్న కుట్రపూరితంగా వ్యవహరిస్తుంది అన్నారు. ఈ విషయంపై మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ వెంటనే స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు రెండు రోజులలోగా నీటిని అందజేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరు, కందికట్కూర్,వల్లంపట్ల,ఓబులాపూర్,నర్సక్కపేట,రంగంపేట,వంతడుపుల, గాలిపల్లి,జవారిపేట,తాళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొని వారు మాట్లాడుతూ మధ్యమానేరు జలాశయం కుడి కాలువ ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని,రెండు రోజులలోపు కుడి కాలువ ద్వారా మరియు వాగు ద్వారా నీళ్లు విడుదల చేయకపోతే రైతులం అందరం కలిసి మధ్యమానేరు ముట్టడించి గేట్లు బద్దలు కొట్టి మేమే నీటిని వదులుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలుగ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి



**హనుమకొండ జులై 17(మనవార్త ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల సమీపంలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల నడి కూడా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి,తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజకవర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025- 26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లెయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. సెర్ప్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు,అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రతి కుటుంబం సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలాలకు చెందిన 2483 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల నుంచి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల, నడికూడ తహసీల్దార్లు, డిఆర్డిఏ అధికారులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్ తనిఖీ చేసిన రాష్ట్ర ఆడిటింగ్ ఆఫీసర్ శ్రీనివాసచారి



చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని రాష్ట్ర ఆడిటింగ్ జాయింట్ అధికారి శ్రీనివాసచారి తనిఖీ చేశారు, హాస్టల్ రికార్డులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఇంటర్నల్ ఆడిటింగ్ అని రికార్డులను మాత్రమే పరిశీలించి నివేదిక అందించనున్నట్లు తెలిపారు, హాస్టల్ లో రికార్డులను సరిగా మెయింటెనెన్స్ చేస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు ఆయన సూచించారు, హాస్టల్ కు సంబంధించిన సమస్యలను హాస్టల్ వార్డెన్ దశరథం, రాజు,లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి



**హనుమకొండ జులై 17(మనవార్త ప్రతినిధి):**పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద విదేశాలకు పంపే ఎస్సీ విద్యార్థుల సంఖ్యను 210 నుండి 500 కి పెంచటాన్ని ఆహ్వానిస్తున్నాం కానీ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదిత ఫైల్ సీఎం ఓ లో ఆమోదం కోసం పది నెలలుగా ఎదురుచూస్తున్నా ఆ ఫైల్ పై ముఖ్యమంత్రి సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. అంబేద్కర్ విద్యానిధిలో ఒక యూనిట్ కి ఒకటిన్నర మంది విద్యార్థులు పోటీ పడుతుంటే పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద ఒక యూనిట్ కి 20 మంది పోటీ పడుతున్నారు కాబట్టి లబ్ధిదారుల సంఖ్యను పెంచకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు. బీసీలకు బడ్జెట్ లో 20 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ముఖ్యమంత్రి బీసీలను మోసం చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ ఎర్రబొజ్జు రమేష్ చిన్నాల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలి



**-ప్రైవేట్ పాఠశాలల బస్సులలో విద్యార్థుల ఓవర్ లోడింగ్...**

**-ఓవర్ లోడింగ్ తో బస్సులు నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...**

**-జిల్లా రవాణా శాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం అందజేత..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపు తున్న ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బస్సులలో విద్యార్థులను ఓవర్ లోడింగ్ తో ఇరికించి ఒకరిపై ఒకరిని కూర్చోబెడుతూ నడుపుతున్న పాఠశాలల బస్సులను సీజ్ చేసి సంబంధిత పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీవో కు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు మండలాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను ఓవర్ లోడింగ్ తో పాఠశాలకు తరలిస్తూ ఒకరిపై ఒకరిని కూర్చోబెడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ హింసిస్తున్నారని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యం ప్రాథమిక సహకార సంఘం



**-చైర్మన్ గౌడుగు తిరుపతి నేతృత్వంలో రూ.86 లక్షల దీర్ఘకాలిక రుణాలు రైతులకు పంపిణీ..**

**ఇల్లంతకుంట జులై 17 (మన వార్త ప్రతినిధి)**

రైతుల అభివృద్ధి కోసం ప్రాథమిక సహకార సంఘం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్యాక్స్ చైర్మన్ గౌడుగు తిరుపతి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘంలో దీర్ఘకాలిక (కర్షక మిత్ర) రుణాల క్రింద రూ. 86 లక్షల విలువైన చెక్కులను 13 మంది రైతులకు పంపిణీ చేశారు. అలాగే, పంట అవసరాలకు స్వల్పకాలిక రుణాల కింద రూ. 50 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు బ్యాంకు సేవలను ఉపయోగించుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి వ్యవసాయంలో అభివృద్ధి సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ గజ్జల సత్తయ్య,సీఈఓ చిట్టి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవన్నపేట సబ్ స్టేషన్ సందర్శించిన



**-ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి..**

**హసన్ పర్తి జూలై17 (మనవార్త ప్రతినిధి):**నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ పనుల పురోగతి పై గురువారం 33/11 కెవి దేవన్నపేట సబ్ స్టేషన్ ను సందర్శించి,రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ పనుల పురోగతి పై అధికారులతో చర్చించారు. అనంతరం మాట్లాడుతూ. వినియోగదారులకు మరింత మెరుగైన.నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం (ఆర్టిఎఫ్ఎంఎస్) ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు. రియల్ టైంలో కచ్చితమైన సమాచారం పొందగలుగుతామని తద్వారా వేగవంతంగా చర్యలు చేపట్టవచ్చని, ఫీడర్ ల పర్యవేక్షణ, త్వరితగతిన ప్రతి స్పందించడం ద్వారా అంతరాయాలు గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. దీని వలన కలుగు ప్రయోజనాలు వివరిస్తూ. ఈ సాంకేతికతను స్కాడా కంట్రోల్ రూమ్ నుండి నిర్వహించవచ్చును. రియల్ టైంలో విద్యుత్ అంతరాయ సమాచారాన్ని ఫీల్డ్ సిబ్బందికి తెలియపరచి అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం. ఓవర్ లోడ్ హెచ్చరికలు ఫీల్డ్ సిబ్బందికి రియల్ టైంలో తెలియజేయడం. విద్యుత్ వినియోగం ,వోల్టేజి లెవెల్స్ మొదలైన వివరాలు రియల్ టైం లో సేకరించడం .కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని వేగవంతంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం (అర్టిఎఫ్ఎంఎస్) ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు. తరువాత మడికొండ సెక్షన్ లో ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లను కూడా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సిఈ ప్రాజెక్ట్స్-తిరుమల్ రావు, ఎస్ఈ ఓపి హనుమకొండ- పి. మధుసూదన్ రావు, జిఎం ఐటి -శ్రీనివాస్, డిఈ ఎంఆర్టి, విజిలెన్సు కె. అనిల్ కుమార్, డిఈఎంఆర్టి- దర్శన్,ఏడిఈఓపి హసన్పర్తి పి.అశోక్, ఎంఆర్టి ఏడిఈ,ఏఈ. చింతగట్టు టౌన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు నడిపిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య తన స్వహస్తాలతో ఆర్టీసీ బస్సును నడిపారు. ఆలేరు మండల , గ్రామ ప్రజల కోరిక మేరకు కూకట్ పల్లి డిపో కు చెందిన ఆర్ టి సి బసును జగద్గిరిగుట్ట నుండి ఆలేరు మండలం బహద్దూర్ పేట , మంతపురి , దిలావర్ పూర్ , ఇక్కుర్తి , శర్బనాపురం , మటూర్ , అమ్మనబోల్ , గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు కొందరి ప్రయాణికుల కోరిక మేరకు బస్సు రాకపోకలను ఏర్పాటు చేశారు. దీంతో బస్సు నడిపి ఆ రూట్ లో సేవలను ప్రారంభించారు. దీంతో డిపో మేనేజర్ కి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేహార్ హరి , సిఐ శ్రీలత , ఏడిసి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కులవృత్తులపై మన వార్త ప్రత్యేక కథనం



**చిన్న శంకరం పేట జూలై 17 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రస్తుత ధర్మంలో రోజురోజుకు చేతివృత్తులు అంతరించిపోతున్నాయి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ఔన్నత్యాన్ని చూడాలంటే ప్రస్తుతం ఎక్కడ కూడా కనిపించకుండా పోయాయి, గ్రామంలోకి ప్రవేశించేటప్పుడు మొట్టమొదటిలోనే కుమ్మరివాములు మండుతూ ప్రజలకు స్వాగతం పలికే ఆ తర్వాత కమ్మర్లు కొలిమిలో సమ్మెట దెబ్బల చప్పుల్లు వినబడుతూ ఉండేవి, ఇంకొంచెం గ్రామంలోబలికి వెళ్లి చూస్తే చేనేత కార్మికులు మగ్గాలు కనబడేవి మరోవైపు దొంగలు నేస్తూ కురుమలు కనబడేవారు అలాంటిది నేడు గ్రామాలలో చేతివృత్తుల వారు జీవనాధారం లేక ఇతర మార్గాలను ఎంచుకొని జీవనం కోసం పోరుగు ప్రాంతాలకు వెళ్లిపోవడం జరుగుతుంది, ప్రభుత్వాలు మారిన మా తల రాతలు మారడం లేదని, ప్రస్తుతం ప్లాస్టిక్ రావడంతో సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఈ పోటీ ప్రపంచంలో ఉపాధి కోసం పోరాడుతున్నాయి, గతంలో ఎన్నో కుటుంబాలు కుండలు తయారు చేస్తూ జీవనం గడిపేవారు నేడు కేవలం పండుగలు, పెళ్లిళ్లు, బోనాలకు, మాత్రమే కుండలు వాడుతున్నారు, మార్కెట్లోకి ప్లాస్టిక్ రాకతో కుమ్మరి కులస్తులు ఉపాధిని కోల్పోయి బతుకుతెరువు కోసం ఇతర మార్గాలను ఎంచుకొని జీవిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుల వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ఆదుకోవాలని ఆశిద్దాం.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో నష్టపోయాం..



**-పనులు చేయించిన మహిళల ఆవేదన...**

**రామాయంపేటజూలై 15(మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట పట్టణంలోని అమ్మ ఆదర్శ (మండల ప్రాథమిక ఉర్దూ పాఠశాల) లోపనులు చేయించిన ఓబీ మహిళలు తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు కాగా నజీమా బేగం, మరో మహిళ నజీమా బేగం కలిసి పాఠశాలలో రెండు ట్యాంకులు నిర్మించడానికి పనులు చేపట్టారు. వాటితో పాటు బెడ్డు పోయించి రింగులు వేయడం జరిగిందని తెలిపారు. పనులు పూర్తఅయ్యే సమయంలో రెండు ట్యాంకులకు మంజూరు రాలేదని కేవలం ఒక ట్యాంకు మాత్రమే నిర్మించాలని గతంలో ఉన్న ఇరిగేషన్ ఏఈ తో పాటు హెచ్ఎం చెప్పడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బయట వడ్డీకి తెచ్చి పనులు చేయిస్తే తమపై కక్షతో ఇలా అడ్డుపడడం మంచిది కాదన్నారు. పాఠశాలలో బాత్రూంలో టైల్స్, విద్యుత్ వైరింగ్ ఫ్యాన్లు చేయించడం జరిగిందన్నారు. తాము నిర్మిస్తే రెండు మంజూరు వస్తాయని మాకు ఇవ్వడం వల్ల ఒక ట్యాంకి మంజూరు వచ్చిందని చెప్పడం బాధాకరమన్నారు. వచ్చిన బిల్లులో కూడా తాము చేసిన పనులకు సరిపడే విధంగా రాలేదని ఈ విషయంలో తాము ఆ డబ్బులను కూడా తీసుకోలేదని ఓబిలు చెప్పారు. మీరు డబ్బులు తీసుకోకుంటే వాపస్ వెళ్తాయని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్తశుద్ధితో పనులు చేస్తే తీర ఇలా అన్యాయం చేయడం సమంజసం కాదని అంటున్నారు. కేవలం ఈ పనులు వారికి అప్పగించకపోవడం వల్లే ఇలా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో మండల విద్యాధికారి శ్రీనివాసును వివరణ అడుగగా ఎస్టిమేట్ ప్రకారం తాము వచ్చిన నిధులను ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్టిమేట్ వచ్చిన విధంగా బిల్లులు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్తున్నారు. ఇది ఏమైనా పనులు చేసిన తమకు అన్యాయం జరిగిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండలంలోని దాదాపు అన్ని పాఠశాలలో కూడా పనులు చేసిన మహిళలకు సరైన బిల్లులు సమయానికి రాక అవస్థలు పడుతున్నారనే సమాచారం. ఇప్పుడు ఉన్న ఇరిగేషన్ ఏ ఈ సూర్యకాంత్ ను వివరణ కోరగా నేను రామాయంపేటలో అందుబాటులో లేను నేను తర్వాత చూస్తానని అడిగి తెలుసుకుంటానని చెబుతున్నారు.

## గంభీరావుపేట పాఠశాలలో ఘనంగా జరిగిన ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్



**గంభీరావుపేట జూలై 17 మనవార్త ప్రతినిధి**గంభీరావుపేట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం రోజున అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ వైస్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ లో భాగంగా ఒక రోజు ఫైనాన్సియల్ ఎంటర్ ప్రైజ్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థ , వ్యాపార రంగం, ఆర్థిక లావాదేవీలు, ఇన్సూరెన్స్, ఎటిఎం సర్వీసుల సేవలు, నగదు రహిత లావాదేవీలు తదితర అంశాలపైనా స్టాల్స్ ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది. ఈ వర్క్ షాపులో విద్యార్థులు స్వయంగ పాల్గొని వివిధ రకాల వ్యాపార లావాదేవీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులు రూపొందించిన వివిధ స్టాల్స్ ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రదానోపాధ్యాయురాలు పద్మాదేవి , ఉపాధ్యాయులు మరియు అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దూరంగ్ బోసు మల్లిక్, మహేందర్ లంక, క్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వార్డు అధికారి కార్యాలయాలన్నీ ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట , ఆలేరు మున్సిపాలిటీల పరిధిలోని పలు వార్డులలో అధికారుల కార్యాలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , ఎమ్మెల్సీ నేలికంటి సత్యంతో కలిసి గురువారం రోజున ప్రారంభించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో మొదటి వార్డు అధికారి కార్యాలయం , ఆలేరు మండల పరిధిలోని బహదూర్ పేటలోని ఆరవ వార్డులో వార్డు అధికారి కార్యాలయాలను ప్రారంభించారు. వార్డు అధికారి కార్యాలయం వేదికగా మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వార్డు కార్యాలయలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి మున్సిపాలిటీ వార్డులను అభివృద్ధి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని , ఈ వేదికగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ఎమ్మెల్సీ సత్యంతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పాత వేతనాలు వెంటనే చెల్లించాలంటూ వారాంతపు సమావేశాన్ని బహిష్కరించిన ఫీల్డ్అసిస్టెంట్లు



**చేగుంట జులై 17,(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్స్,యూనియన్,పిలుపుమేరకు చేగుంట లో ఎంపీడీవో చిన్నారెడ్డికి మూడు నెలల వేతనాలు రాని కారణంగా వారాంతపు మీటింగ్ ను బహిష్కరిస్తూ ఎంపీడీవో కి మెమోరాండం ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వై. మాణిక్యం ఉపాధ్యక్షులు వి. వెంకటేశం ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రెడ్డి ,సత్తయ్య, స్వామి, రాజా గౌడ్ ,యాదగిరి ,రామస్వామి, బాబయ్య, ఆంజనేయులు, కృష్ణమూర్తి ,కుమార్, లక్ష్మి, ఏసుమని,సీనియర్ మేట్స్,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎర్రం రవీందర్




**చేగుంట జులై 17,(మన వార్త ప్రతిని నరేందర్)**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆద్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మక్క రాజుపేట గ్రామానికి చెందిన ఎర్రం రవీందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన రవీందర్ కు దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎర్రం రవీందర్ గుప్తా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ ఏ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమం లో స్టాలిన్ నర్సిములు, మాజీ ఎఎంసి చైర్మన్ రజనకూ ప్రవీణ్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, అయిత పరంజ్యోతి, నదీమ్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓయూ ఎస్.బి.ఐ బ్యాంక్ నూతన మేనేజర్ గా గణపతి



**-పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 17, మనవార్త.**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నూతన మేనేజర్ గా నియమితులైన గణపతిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు ఎస్ బి.ఐ బ్యాంకు లో బ్యాంకు ఖాతాలు, కళాశాలకు సంబంధించిన మెస్ డిడి లు, కళాశాల ఫీజు డీడీలు, ఇతర బ్యాంకు సర్వీసులలను సకాలంలో అందించి విద్యార్థులకు సహకరించాలని నూతనంగా వచ్చిన మేనేజర్ ని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మేనేజర్ విద్యార్థులకు, ప్రజలకు బ్యాంక్ సేవలను అందేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, శివాజీ, స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి చేయాల్సిన కేవైసీ పనినిచ పంచాయతీ కార్మికుడు చేయడం ఏంటి..




**నార్సింగి జూలై 17(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేవైసీ చేశారు. పట్టణ కేంద్రంలో 96 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మహిళ పథకంలో మంజూరు అయ్యాయి. దీంతో లబ్ధిదారులు ఆధార్ కార్డు, ఐరిష్ స్కాన్ చేసి కేవైసీ చేశారు. కాగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఐరిస్ స్కాన్ కేవైసీ సంబంధిత పంచాయతీ కార్యదర్శి చేయవలసి ఉండగా, కార్యదర్శి కాకుండా పంచాయితీ కార్మికుడు ఉండడం గమనార్హం. కార్యదర్శి నాగ భూషణం స్థానంలో పంచాయతీలో పనిచేసే కార్మికుడు ఐరిస్ తీయడం, ఇందిరమ్మ ఇళ్ల ఫోటోలు తీయడం ఆప్ లో అప్లోడ్ చేయడం అంత వేణు అనే కార్మికుడు చేస్తున్నాడని ఇది ఎంత వరకు సబబని, వేణు గ్రామ నివాసి కావడం వల్ల అసలు కేవైసీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగుతుందా అని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి సమయానికి రాకుండా ఎప్పుడు వస్తున్నాడో ఎప్పుడు వెళ్తున్నాడో అతను చేయవలసిన పనిని పంచాయతీ కార్మికుడితో చేయించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం అంతా తన ఇష్టా రాజ్యంగా నడుసుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపించారు.

## మీకోసం ప్రోగ్రాం సైబర్ నేరాలపై యువత



**గంభీరావుపేట జూలై 17 మనవార్త ప్రతినిధి.**

అప్రమత్తంగా ఉండాలని గంభీరావుపేట ఎస్ఐ. రమాకాంత్ అన్నారు. గురువారం పోలీసు స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ. రమాకాంత్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు విధిగా పాటించాలన్నారు. సోషల్ మీడియాపై పోలీసు నిఘా ఉంటుందని జాగ్రత్త వహించాలని,సీసీ కెమెరాల అవశ్యకతను వివరించి ప్రజలను అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పర్శరాములు, బాలశ్రీనివాస్, సాయిరాం కృష్ణ, మల్లేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా తిరుప్పావడ సేవ



**-స్వర్ణగిరిశుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 17 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో గురువారం రోజు సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నివేదన చేసి కర్పూరమంగళ హారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు నవరత్న , సువర్ణ ఆభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**-ఎస్సై సిరిసిల్ల అశోక్..**

**ఇల్లంతకుంట జూలై 17 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ లో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహనాలకు నెంబర్ ప్లేట్లు,సంబంధించిన పత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని కూడా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని,నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపై తిరిగినట్లు కనిపిస్తే వాటిని సీజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,వాహనాలను హెల్మెట్ పెట్టుకుని నడపాలని,ఆయన సూచించారు. తల్లిదండ్రులు ఎవరైనా బాధ్యత రహితంగా మైనరు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే,తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.